
# జనంకోసం




ప్రచురణ: హైదరాబాద్ | ఎడిటర్ : ఆర్కే దయాసాగర్ | సంపుటి:02 | సంచిక : 451 | 10 ఆదివారం నవంబర్ 2024 పేజీలు 4 | వేల 5.00

### దళిత బంధు నిధులు విడుదల చేసే వరకూ


# పోరాటం ఆపను

నన్ను చంపినా పర్వాలేదు కానీ దళిత బంధు విడుదల చేయండి

అంబేద్కర్ విగ్రహం వద్ద కౌశిక్‌రెడ్డి నిరసన

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 9 జనం కోసం :**



నా చేయి విరగొట్టినా పర్వాలేదు.. నన్ను చంపినా హుజురాబాద్ నియోజకవర్గంలోని నా దళితబిడ్డలకు రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేసే వరకు పోరాడుతూనే ఉంటాను అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు రెండో విడుత నిధుల కోసం దళిత సోదరులతో కలిసి పాడి కౌశిక్ రెడ్డి నిరసనకు దిగారు.

వివరాలు 2లో

## లక్నోకు వెళ్తున్న రైలుపై రాళ్ల దాడి

**లక్నో,నవంబర్ 9 జనం కోసం :**

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సెమీహైస్పీడ్ వందే భారత్ రైళ్లపై దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ నుంచి ఉత్తరప్రదేశ్ లక్నోకు వెళ్తున్న రైలుపై రాళ్ల దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ యువకుడిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. 22546 నంబర్ గల వందే భారత్ రైలు గురువారం లక్నోకు వెళ్తోంది.

వివరాలు 12లో



### మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు కేకు ముక్కల్లా

# ప్రాజెక్టులు



## ప్రాజెక్టులో భారీగా అవినీతి

## మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణలు

**హైదరాబాద్, నవంబర్ 9 జనం కోసం :**

నారాయణపేట..కొడంగల్ లిఫ్ట్ పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్‌కు అప్పగించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లిఫ్ట్ ద్వారా రేవంత్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు కేకు ముక్కల్లా పంచారు. ఎల్ అండ్ టీ, ఎన్‌సీసీ(నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ) లాంటి కంపెనీలను కాదని ఎక్కువ కోట్ చేసిన మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు ఎలా కట్టబెడుతారు..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదానికి కారణమైన మేఘాను బ్లాక్ లిస్టులో పెట్టాల్సింది పోయి మేఘాకే ఈ ప్రాజెక్టును గిఫ్ట్‌గా ఇచ్చారు.

వివరాలు 2లో

## ప్రధాని మోడీ అబద్దాల ప్రచారం ఆపాలి

అప్పే వరకు నిజాలు చెబుతూనే ఉంటాం

మహారాష్ట్ర ప్రచారంలో సిఎం రేవంత్

**ముంబై,నవంబర్9 జనం కోసం:**



మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఆయన అబద్దాలు మాననంత వరకు నిజాలు చెబుతూనే ఉంటామని అన్నారు.తెలంగాణలో ఇచ్చిన అన్ని హామీలు నేరవేరుస్తున్నామని.. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని మోడీ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. విభజన రాజకీయాలతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో పర్యటించారు.

వివరాలు 12లో

### రేవంత్ తాటాకు చప్పళ్లకు

# ఎవరూ బెదరరు

కేటీఆర్ అరెస్టు చేయిస్తా అని లీకులు ఇస్తుండు

ప్రశ్నించే గొంతుపై దాడి చేయాలని కుట్రలు

నర్సాపూర్ విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు

**మెదక్, నవంబర్ 9 జనం కోసం :**



రేవంత్ తాటాకు చప్పుళ్లకు ఇక్కడ ఎవరూ భయపడేవారు లేరని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కావాలనే కొందరితో కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తున్నానని లీకేజీలు పంపుతున్నారని ఆయన ఆరోపించారు.

వివరాలు 2లో

### నెహ్రూ జయంతి నుంచి సోనియా బర్త్‌డే వరకు

## ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణ

భట్టి అధ్యక్షతన కమిటీ భేటీ

**హైదరాబాద్,నవంబర్9జనం కోసం:**



కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఏడాదిగా చేసిన పనులను ప్రలజకు వివరించాలని నిర్ణయించారు. ప్రజా విజయోత్సవాలు ఏవిధంగా జరపాలి, ఏ అంశాలపై ప్రచారం చేయాలనే దానిపై విధివిధానాలు రూపొందించేందుకు భట్టి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ సమావేశమైంది. ఈ మేరకు ఉత్సవాల నిర్వహణపై శనివారం జరిగిన సబ్‌కమిటీ భేటీలో పలు నిర్ణయాలు తీసుకోవడంతోపాటు రోడ్‌మ్యాప్ సిద్ధం చేశారు. దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజున ప్రజా విజయోత్సవాలు ప్రారంభించి.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజు వరకు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించింది. విజయోత్సవాల్లో భాగంగా భారీగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ 25 రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలతో పాటు పలు కీలక అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపైనా ప్రజలకు ఈ కార్యక్రమాల ద్వారా వివరించనున్నారు.

వివరాలు 2లో




### పితృస్వామ్యం ఉందని

# నిందించొద్దు

అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారు

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్

**బెంగళూరు,నవంబర్9జనం కోసం:**

పితృస్వామ్యం ఉందని నిందించొద్దని, అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారని మహిళా సాధికారత, పితృస్వామ్యంపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పితృస్వామ్యం మహిళ ఎదుగుదలను అడ్డుకుంటే ఇందిరా గాంధీ ఏ విధంగా ప్రధానమంత్రి అయ్యారని ప్రశ్నించారు.

వివరాలు 2లో

### ఎమ్మెల్యే పాడి అరెస్ట్

# అప్రజాస్వామికం

మాజీమంత్రి వేముల ప్రశాంత్ విమర్శలు

**నిజామాబాద్,నవంబర్9జనం కోసం:**



దళితబంధు రెండో విడత డబ్బులు విడుదల చేయాలని ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలియజేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, లబ్ధిదారులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రశ్నించిన వారందరిపై కేసులు పెట్టడం, దాడులు చేయడమేనా ప్రజా పరిపాలనా అని నిలదీశారు.

వివరాలు 2లో

### 370 పునరుద్దరణపై కాంగ్రెస్‌కు

# ఎందుకు ప్రేమ

దేశమంతా ఒక్కటిగా ఉండడం ఇష్టం లేని కాంగ్రెస్





## ఎటిఎంలుగా మారిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రలు

## మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు



**ముంబై,నవంబర్9 జనం కోసం:**

ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడు తోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఎటిఎంలుగా మార్చు కుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతికూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుం దన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ(ఓ÷ఎం) అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..

వివరాలు 2లో

# జనంకోసం

## సంపాదకీయం

## గత్తర రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్, వైకాపా!

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు పార్లమెంట్‌లోనూ ప్రాతినిధ్యం లేదు. అలాగే అసెంబ్లీలో విపక్షంగా తగినంత బలంగా ఉన్నా..నిమర్శనాత్మక వైఖరి మాత్రం అవలంబించడం లేదు. ఎపిలో అసెంబ్లీకి ఎన్నికైన వైకాపా నేతలు జగన్ సహా, ఆయన ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు రాబోమని భీష్మించారు. ఎపిలో 11నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగనుండగా, విపక్ష హోదా లేదు కనుక అసెంబ్లీకి రానని జగన్ ప్రకటించారు. ఇంతకన్న దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఆయనది వితండవాదం తప్ప మరోటి కాదు. అధికారం లేకపోతే ప్రజాసమస్యలపై పోరాటం చేయలేమని వారు చెప్పకనే చెప్పారు. తెలంగాణలో కూడా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. వీరికి అధికారం, అక్రమ సంపాదనలే ముఖ్యమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇకపోతే విపక్షమంటే అధికార పక్షాన్ని విమర్శించడం మాత్రమే అన్న సూత్రం మీద ఎపిలో వైకాపా, తెలంగాణలో బిఆర్ఎస్ నడుచుకుంటున్నాయి. ఏ పనైనా చేయని ..అందులో విమర్శలు చేయడం, గుడ్డుమీద వెంట్రుకలు ఏరడం నేర్చుకున్నాయి. ఇంతటి బాధ్యతా రాహిత్య విపక్షాలను చూసివుండం. అధికారంలో ఉంటే ప్రజలతో సంబంధం లేకుడా ఈ రెండు పార్టీలు పాలన చేశాయి. ప్రజలను దగ్గరకు రాకుండా కంచెలు వేసుకున్నాయి. ఇనుప గడీలను కట్టుకున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అందినకాడికి దోచుకున్నాయి. రాష్ట్రలను అప్పుల కుప్పగా చేశాయి. ఇప్పుడు అధికారం పోవడంతో ఈ రెండు పార్టీల నేతలు గగ్గోలు పెడుతున్నాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే తమదే అధికారం అని తొడలు చరుస్తున్నాయి. వీరి కోసం ఇప్పుడు ఎన్నికలు పెట్టాలేమో. ఎన్నికల సంఘం కూడా వీరి గురించి ఆలోచిస్తే మంచిది. నిజానికి పార్లమెంట్ ఎన్నికల ముందు తెలంగాణలో బిఆర్ఎస్‌కు ఒక్కసీటు కూడా రాదని సర్వేలన్నీ తెలిపాయి. అనుకున్నట్టుగానే ఒక్కటంటే ఒక్క ఎంపి సీటు దక్కలేదు. అయినా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. చేసిన అప్పుల గురించి మాట్లాడరు. తప్పుల గురించి మాట్లాడరు. జాతీయ పార్టీగా ప్రకటించుకున్నా..కనీసం ఓ నాలుగైదు ఎంపి సీట్లు గెలిచివుంటే పార్టీ మనుగడ సాధ్యం అయ్యేది కానీ అలా జరగేలదు. బిఆర్ఎస్ పార్టీలో నిరంకుశ విధానాలు తట్టుకోలేకపోతున్నామని అనేకులు ఇప్పటికే ప్రకటించారు. అందుకేనేమో ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరారు. పలువురు ఎమ్మెల్యేలు జారుకున్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటీఆర్ రంగంలోకి దిగారు. హరీష్ రావు, కెటిఆర్ ఇద్దరూ రోజూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తూ..ప్రజల్లో ఉండడానికి పనిచేస్తున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పేందుకు నానా తంటాలు పడుతున్నారు. రైతులను పరామర్శించే కార్యక్రమాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం కానరావడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టమని విమర్శలు చేస్తోంది. మాతో 20మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని బీరాలు పలుకుతుంది. తనముందున్న అన్ని అస్త్రాలను ఉపయోగించాలని చూస్తున్నారు. అయితే ఇప్పుటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. రేవంత్ ప్రభుత్వం కూలుతుందని, అధికారులు జాగ్రత్త అని కెటిఆర్ హెచ్చరిస్తున్నారు. ఎపిలో కూడా జగన్ సరిగ్గా ఇంలాటి హెచ్చరికలే

చేస్తున్నారు. ఇరువురి ఎజెండా ఒక్కటే కావడంతో ఒకే రకమైన లెక్కలతో ముందుకు పోతున్నారు. దీనికితోడు సిఎం రేవంత్‌రెడ్డి తీరుపై సానుకూల దృక్పథం రోజురోజుకూ బలపడుతోంది. అన్నింటికి మించి దొరల పానలకు దూరంగా ఉన్నామన్న భరోసా ప్రజల్లో వచ్చింది. అసెంబ్లీ,పారల్మెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు చెక్ పెట్టిన కాంగ్రెస్ ..మళ్లీ కోలుకోకుండా ఉండేందుకు ప్రజల్లోకి వెళ్లి అనేక కార్యక్రమాలు చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మరింతగా దిగజారింది. ఆ పార్టీ మరో నాలుగేళ్లు ఓపిక పట్టేందుకు సిద్దంగా లేదు. ఎపిలో జగన్ కూడా అధికారం మరిగిన కారణంగా అధికారం లేకుండా ఉండలేక పోతున్నారు. అవినీతిలో కూరుకుపోయిన గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఊడుతుందా అంటూ... పొలిటికల్ మైండ్ గేమ్‌తో అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లోకి నెట్టేందుకు బిఆర్ఎస్ నేతలు కామెంట్స్ చేస్తున్నారు. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని కెటిఆర్ అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఆ పార్టలో గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు. రాష్ట్రంలో గందర గోళ రాజకీయాలు ఉంటాయని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని కేసీఆర్ సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడం అనే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధ[illegible]యినట్లు తెలుస్తోంది.

## 370 పునరుద్దరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ

మొదటి పేజీ తరువాయి

ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారం లోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. 288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ పరివార్'కు ఎటిఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఎటిఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహి పరివార్‌కు ఎటిఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఎటిఎంలుగా మారాయని మోడీ ఆరోపించారు. మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 'ఎంవిఎ అంటే అవినీతి, టోకెన్ డబ్బు, బదలీ నియామక వ్యాపారం అనేదని మొత్తం దేశానికి తెలుసు' అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రధాని మరింతగా తూర్పారపడుతూ, పార్టీ షాహీ పరివార్ ఎన్నడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ 'పంచ్‌తీర్థ్'ను సందర్శించారా అని తాను సవాల్ చేస్తున్నానని చెప్పారు. మధ్య ప్రదేశ్‌లోని మ్హౌలోని అంబేద్కర్ జన్మస్థలం, యుకెలో ఆయన చదువుకున్నప్పుడు లండన్‌లో ఆయన బస చేసిన ప్రదేశం, నాగ్‌పూర్‌లో ఆయన బౌద్ధమతం స్వీకరించిన దీక్ష భూమి, ఢిల్లీలోని ఆయన 'మహాపరినిర్వాణ్ స్థల్', ముంబయిలోని 'చైత్య భూమి'ని ఉద్దేశించి మోడీ 'పంచ్‌తీర్థ్' పదం ప్రస్తావించారు. 'బాబాసాహెబ్ దళితుడు కనుక, రాజ్యాంగం రూపకల్పన ఘనత ఆయనకు దక్కినందున ఆయనను వారు ద్వేషిస్తారు. బాబాసాహెబ్ నాకు, బిజెపి, నా ప్రభుత్వానికి ఒక స్ఫూర్తిదాత. ఆయన వారసత్వ సంపదకు సంబంధించిన ప్రదేశాలను మా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మా యుపిఐకి భీమ్ యుపిఐ అని నామకరణం చేశాను' అని మోడీ తెలియజేశారు. కులాలు, మతాలను పరస్పరం వైరి వర్గాలుగా మార్చడం, దళితులు, వెనుకబడిన వర్గాలు సమైక్యం కాకుండా నిరోధించడం కాంగ్రెస్ గేమ్ ఎ÷-లాన్ అని, అయితే, 'ఏక్ హై తో సేఫ్ హై' అనే మంత్రాన్ని అనుసరించి హర్యానా ప్రజలు ఆ కుట్రను భగ్నం చేశారని మోడీ అన్నారు. దేశం దుర్బలంగా ఉంటేనే తాను పటిష్ఠం కాగలనని కాంగ్రెస్‌కు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. గడచిన రెండు విడతలలో తన ప్రభుత్వం నాలుగు కోట్ల మంది పేద ప్రజలకు ఇళ్లు సమకూర్చగలిగిందని, మరి మూడు కోట్ల ఇళ్లు నిర్మించనున్నదని మోడీ తెలిపారు, తన మూడవ విడతలో మహారాష్ట్రలోని వాధవాన్ రేవుతో సహా అనేక లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని, అది పూర్తి అయితే దేశంలోనే అతి పెద్దది అవుతుందని ప్రధాని మోడీ చెప్పారు.

## లక్నోకు వెళ్తున్న రైలుపై రాళ్ల దాడి

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో లక్సర్ మొరదాబాద్ రైల్వే సెక్షన్‌లోని ఖరంజా కుతుబ్‌పూర్ గ్రామ సమీపంలోకి రాగానే రైలుపై కొందరు రాళ్లు రువ్వారు. ఈ దాడిలో-6 కోచ్ కిటికీ అద్దానికి పగుళ్లు ఏర్పడ్డాయి. ఈ ఘటనతో రైల్లోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై లోకో పైలట్ మొరదాబాద్‌లోని కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. ఆర్‌పీఎఫ్‌కు చెందిన బృందం కుతుబ్‌పూర్ గ్రామానికి చేరుకొని ఘటనపై విచారణ చేటప్టింది. ఈ మేరకు 22 ఏళ్ల సల్మాన్ అనే యువకుడిని అరెస్ట్ చేసినట్లు అధికారులు శనివారం తెలిపారు.

## నెహ్రూ జయంతి నుంచి సోనియా బర్త్‌డే వరకు ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణ

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మొదలుపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి వరకు ఈ సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భేటీ అనంతరం భట్టి మాట్లాడుతూ.. 'ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఉస్మానియా ఆస్పత్రి, స్పోర్ట్స్ వర్సిటీకి శంకుస్థాపన చేస్తాం. 28న పారామెడికల్, 16 నర్సింగ్ కళాశాలలను ప్రారంభిస్తాం. ఉత్సవాల్లో భాగంగా పలు కంపెనీలో ఒప్పందాలు చేసుకుంటాం. గ్రూప్-4కు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తాం. డిసెంబర్ 9న హైదరాబాద్‌లో భారీగా ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తాం' అని తెలిపారు.

## రేవంత్ తాటాకు చప్పుళ్లకు ఎవరూ బెదరరు

మొదటి పేజీ తరువాయి

మీ అన్యాయాలను ప్రశ్నిస్తూ.. మోసాలను ఎండగడుతున్న కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నావ్ అంటే.. అది రాష్ట్ర ప్రజల మీద దాడి చేయడమే అని రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. కేటీఆర్‌ను అరెస్టు చేయిస్తా అని లీకులు రాయిస్తున్నారు. కేటీఆర్ ఏం చేసిండు.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిండు.. రాష్ట్ర గౌరవం, ప్రతిష్టను పెంచిండు... ముంబై, ఢిల్లీ, బెంగళూరును కాదని హైదరాబాద్‌కు పెట్టుబడులు తెచ్చిండు. ఐటీలో తెలంగాణను నంబర్ వన్‌గా చేసిండు. నువ్వేమో డైవర్షన్ కోసం కేసులు పెడుతా..? అరెస్టులు చేయిస్తా..? అని లీకులు ఇస్తున్నవ్. నీ లీకులకు, తాటాకు చప్పుళ్లకు ఎవడు భయపడడు. ఇవాళ కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నావ్ అంటే అది ప్రశ్నించే గొంతు మీద కుట్ర. ప్రశ్నించే గొంతు మీద దాడి. కేటీఆర్ నీ ప్రభుత్వాన్ని బట్టలు విప్పిండు. మీ అన్యాయాలను ప్రశ్నించిండు. మీ మోసాలను ఎండగట్టిండు. అందుకే నీవు కేటీఆర్ మీద పగ పట్టినవ్.. కక్ష పెంచుకున్నవ్. కానీ ఈ దాడి ఒక్క కేటీఆర్ మీద కాదు.. ఇది రాష్ట్ర ప్రజల మీద, బీఆర్ఎస్ పార్టీ మీద దాడి, ప్రశ్నించే గొంతు మీద దాడిగా మేం చూస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలు అప్రజా స్వామికం. రాష్ట్రంలో పాలనను గాలికి వదిలేసి సీఎం, మంత్రులు గాలిమోటార్లలో చక్కర్లు కొడుతున్నారు. మూసీ దురావస్థకు కారణం కాంగ్రెస్, టీడీపీల పాలననే. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. ప్రజాబలంతోనే కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కొంటాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

## దళిత బంధు నిధులు విడుదల చేసే వరకూ పోరాటం ఆపను

మొదటి పేజీ తరువాయి

శాంతియుతంగా నిరసన చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి దాడికి పాల్పడ్డారు. దీంతో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చేరిన కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ నా చేయి విరగ్గొట్టినా పర్వా లేదు.. నన్ను చంపినా పర్వాలేదు.. కానీ నా దళిత బిడ్డలకు మాత్రం దళితబంధు ఇవ్వకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణలోని దళిత బిడ్డలకు కేసీఆర్ దళితబంధు ఇస్తే.. ఈ రేవంత్ రెడ్డి రూ. 12 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడు. నీవు ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగితే ఈ విధంగా దాడులు చేయిస్తావా..? లాఠీఛార్జ్ చేయిస్తావా..? అని రేవంత్ రెడ్డిపై కౌశిక్ రెడ్డి నిప్పులు చెరిగారు. నన్ను హత్య చేసేందుకు కుట్ర చేశారు. పోలీసుల కుట్రలను నా దళిత సోదరులు అడ్డుకున్నారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని దళిత సోదరులు పోలీసులతో కొట్లాడిన తర్వాత నన్ను హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. దళిత సోదరులే ఇవాళ నా ప్రాణాలను కాపాడారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

## నేడు పాలమూరులో సిఎం రేవంత్ పర్యటన

**హైదరాబాద్,నవంబర్9జనం కోసం:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఉదయం మహబూబ్‌నగర్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఆయన చేయనున్నారు. అమ్మాపురం కురుమూర్తి స్వామి ఆలయంలో సిఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేయనున్నారు. రూ.110 కోట్లతో ఘాట్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ప్రస్తుతం సిఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో ఉండగా శనివారం రాత్రి హైదరాబాద్‌కు సిఎం తిరిగివచ్చారు.

## మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు కేకు ముక్కల్లా ప్రాజెక్టులు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ఖజానా నింపుకునేందుకు తెలంగాణను ఏటీఎంగా వాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంటే రూ. 4,350 కోట్ల ప్రజాధనాన్ని కొందరికి అప్పగించారు. ఈ అవినీతి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు. అయితే మొదట టెక్నికల్ బిడ్స్ తెరిచి నిర్మాణ సంస్థల అర్హతలు, సాంకేతిక అంశాలను అధికారులు పరిశీలించారు. ఎల్ అండ్ టీ, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అనర్హతకు గురైనట్లు అధికారులు తెలిపారు. ఫైస్ బిడ్స్ తెరవగా మిగిలిన రెండు సంస్థలు ఒక్కో ప్యాకేజీ దక్కించుకున్నాయి. మొదటి ప్యాకేజీ కింద రూ. 1,134.62 కోట్ల పనులకు పిలిచిన టెండర్‌కు 3.9 శాతం అధికంగా కోట్ చేసిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎల్-1గా నిలిచింది. 4.85 శాతం అధికంగా కోట్ చేసిన మేఘా ఎల్-2గా నిలిచింది. రెండో ప్యాకేజీ కింద రూ. 1,126.85 కోట్ల పనులకు పిలిచిన టెండర్‌కు 3.95 శాతం అధికంగా కోట్ చేసిన మేఘా ఎల్-1గా, 4.80 శాతం అధికంగా కోట్ చేసిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఎల్-2గా నిలిచాయి.

## ఎమ్మెల్యే పాడి అరెస్ట్ అప్రజాస్వామికం

మొదటి పేజీ తరువాయి

ఇదేనా మీరు చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలన ఎమ్జ్గ÷న్సీ రోజులను తలపిస్తుందని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఒక శాసనసభ్యుడు అని చూడకుండా ఇంత రాక్షసంగా వ్యవహరిస్తారా అని మండిపడ్డారు. ప్రజల చేత ఎన్నుకోబడి.. అదే ప్రజల పక్షాన నిలబడిన ఎమ్మెల్యేపై మీ కనుసన్నల్లోనే పోలీసులు దాడులు చేస్తున్నారని అన్నారు. ఇంత కర్కశంగా వ్యవహరిస్తూ ఉంటే ఇక సామాన్య ప్రజలకు మీ పాలనలో రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఎన్ని దాడులు చేసినా, అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులు వ్యవహరించిన తీరుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బాధ్యులైన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలన్నారు.

## పితృస్వామ్యం ఉందని నిందించొద్దు

మొదటి పేజీ తరువాయి

బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో సమానత్వం ఉందని స్త్రీ, పురుష వివక్షత లేదన్నారు. మహిళా సాధికారతపై అడిగిన ప్రశ్నపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. 'భారత్‌లో మహిళల ఎదుగుదలను పితృస్వామ్యం అడ్డుకుంటే.. మరి ఇందిరాగాంధీ ప్రధాని ఎలా అయ్యారు..? ఇలాంటివి విని మోసపోకండి. మీ కోసం మీరు నిలబడి, తర్కయుక్తంగా మాట్లాడితే. ఏ పితృస్వామ్యం మిమ్మల్ని, మీ ఎదుగుదలను అడ్డుకోలేదు' అని సీతారామన్ పేర్కొన్నారు. అయితే.. మహిళలకు తగిన సౌకర్యాలు కల్పించడం లేదని, దీని కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఆవిష్కర్తలకు ఉన్న అవకాశాలపై అడిగిన ప్రశ్నకు ఆమె బదులిచ్చారు. 'ప్రధాని మోదీ ఆవిష్కర్తలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించారు. కొత్త ఆవిష్కరణల కోసం కేంద్రం కృషి చేస్తోంది. అది మాత్రమే కాకుండా ఆవిష్కరణలకు తగిన మార్కెట్లను కనుగొనేందుకు కృషి చేస్తోంది' అని తెలిపారు. మొత్తం ప్రభుత్వ కొనుగోళ్లలో 40 శాతం ఎమ్ఎస్ఎమ్ఈల నుంచే వస్తున్నాయని వెల్లడించారు. దీనివల్లే 2 లక్షల స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయని.. అందులో 130 యూనికార్న్‌లుగా అవతరించాయని అన్నారు.

## ప్రధాని మోడీ అబద్ధాల ప్రచారం ఆపాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల మీటింగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోడీ అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని స్పష్టం చేశారు. రైతులకు హామీ ఇచ్చిన మేరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని తెలిపారు. రైతులపై ప్రధాని మోడీ వేసిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాక ఆయన పోస్ట్ డిలీట్ చేశారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. రైతులకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.. సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో కులగణన చేపట్టామని పేర్కొన్నారు. హామీల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశంలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో నమోదు అవుతున్నాయని మహాయతి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అంటే శివాజీ మహారాజ్ గుర్తకు వస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమిని గెలిపించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు. మహారాష్ట్ర భాజపా నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్ధాలు చెబుతున్నారు. ఆయన అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా. ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లాయి. ఇక్కడి ప్రజలను మోసం చేసిన భాజపాను ఎన్నికల్లో ఓడించాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# కెపిహెచ్బి కాలనీలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం...

**జనం కోసం ప్రతినిధి, కూకట్పల్లి**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కే పి హెచ్ బి కాలనీ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కే పి హెచ్ బి ఫేజ్-3 రమ్య గ్రౌండ్ తెదేపా దిమ్మె వద్ద నిర్వహించిన కార్యక్రమాన్ని మల్కాజిగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సభ్యత్వం ప్రారంభించిన మొదటి రోజున 100 సభ్యత్వాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, శివసత్యనారాయణ, జాస్తి రమాదేవి, చిరుమామిళ్ళ ఉమ, సుబ్బారావు, వేములపల్లి రాజా, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపికృష్ణ, కిషోర్ కేతినేని, అశోక్ కంఠమనేని, జీవన్ చౌదరి, రేఖ, శ్రీదేవి, మదన్మోహన్, ఆనందరావు, కే వి ఆర్ చౌదరి, సాంబశివరావు, మణికంఠ వర్మ, గౌరీశంకర్, సురేష్, నవీన్, సరళ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బీఆర్ఎస్ నేత రుద్ర అశోక్ జన్మదిన వేడుకలు:

**జనం కోసం ప్రతినిధి కే.ఎస్.ఆర్.రాజు (కుత్బుల్లాపూర్):**


తెలంగాణ ఉద్యమ నాయకులు,ఎమ్మెల్యే కేపి.వివేకానంద్ కి అత్యంత సన్నిహితులు,జగద్గిరిగుట్ట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు,ప్రజా సేవకులు రుద్ర అశోక్ జన్మదిన వేడుకలు శనివారం జగద్గిరిగుట్ట దేవమ్మ బస్తిలోని ఆయన నివాసంలో స్నేహితులు మధ్య ఘనంగా జరిగాయి.ముందుగా వారు అశోక్ తో కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు ఇంతటి పండుగ వాతావరణంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.భవిష్యత్తులో ప్రజా సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుంటానన్నారు.ఈ కార్యక్రమంలో సన్నిహితులు రంగారెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య,స్నేహితులు చెంచారపు భాస్కర్ రెడ్డి,తెరాల శ్రీనివాస్ గుప్తా,పబ్బోజు వీరచారి,పాండాల శ్రీనివాస్ గౌడ్,కూరపాటి శ్రీరామరాజు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు..



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్..

**జనం కోసం ప్రతినిధి కే.ఎస్.ఆర్.రాజు (కుత్బుల్లాపూర్):**

నిరుపేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లా మారిందని,ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు.అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన డిపి కాలానికి చెందిన విజయ లక్ష్మి కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 60000/- చెక్కును సదరు మహిళకి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో అందించారు.ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి భాదిత మహిళ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..




# కులగణన సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి...

## పాపిరెడ్డి నగర్ బస్తీ మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి

**జనం కోసం ప్రతినిధి శేర్లింగంపల్లి**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొట్టమొదటిసారి శ్రీకారం చుట్టిన కులగణన సర్వేకు ప్రజలు సహకరించాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం నుంచి ప్రారంభమైన సర్వే కార్యక్రమంలో భాగంగా పాపిరెడ్డి నగర్ లో సర్వే అధికారులు సిబ్బంది నిర్వహించిన కార్యక్రమంలో శనివారం చంద్రారెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తూ సిబ్బందికి సహకరించారు. ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరిస్తూ సిబ్బంది అడిగే ప్రశ్నలకు పూర్తిస్థాయిలో సమాధానాలు చెప్పాలన్నారు. సర్వే ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు నేరుగా లభించే ఆస్కారం ఉందన్నారు. సర్వే అధికార, సిబ్బంది ముందుగానే ప్రతి ఒక్కరిని కలిసి ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేసి కులగణన సర్వేను విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు . ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి ప్రజలంతా హర్షిస్తున్నానని, సర్వే విజయవంతంగా కొనసాగుతుందన్న ఆశాభావాన్ని చంద్రారెడ్డి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిబి కన్న రావు .మారెళ్ళ శ్రీనివాస్. వనం. ఆంజనేయులు. ఆర్ పి లు రాణి, స్వాతి, స్వర్ణలత. సులోచన వెంకటలక్ష్మి. రమ్య .తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి నగర్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి...

## పిఎసి ఛైర్మన్ను కలసి వినతి పత్రం అందజేసిన బస్తీవాసులు...

**జనం కోసం ప్రతినిధి శేర్లింగంపల్లి**

కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పిఎసి ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ప్రగతి నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా కాలనీ లో అంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజి వ్యవస్థను మెరుగుపర్చలని, అవసరమున్న చోట భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్లు వేయాలని, విధి దీపాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో బస్తివాసులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే ప్రగతి నగర్ కాలనీ లో పర్యటిస్తానని, ప్రగతి నగర్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పారు. త్వరలనే అవసరమున్న చోట భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని పనులను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ కాలనీ వాసులు తిరుపతిరావు, విజయ్ కుమార్, ప్రేమ్ కుమార్, రాము, ముత్తయ్య, ప్రభాకర్, రెడ్డి మోహన్ ,సారయ్య, వినోద్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# మాస్టర్ రిత్విక్ కృష్ణ పుట్టినరోజున రగ్గుల పంపిణీ..

**జనం కోసం ప్రతినిధి శేర్లింగంపల్లి**

మాస్టర్ రిత్విక్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా అవని స్వచ్చంద సంస్థ వ్యవస్థాపకరాలు శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్లోని మహంకాళి నగర్ లో గల కొంతమంది పేద విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి చాక్లెట్లు మరియు రగ్గులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీమతి శిరీష సత్తూర్ మాట్లాడుతూ పిల్లలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నేర్పించడం వల్ల భావితరాలకు వారు ఆదర్శంగా నిలుస్తారని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమం చేయడానికి ముందుకొచ్చిన మాస్టర్ రిత్విక్ కృష్ణ తల్లిదండ్రులైన ప్రసూన, వికాస్ గార్లను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో స్వరూప, ప్రసూన, గాయత్రి , సన్విత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి...

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనం కోసం ప్రతినిధి కూకట్పల్లి**

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రజా సమస్యలను పరిష్కరించాలని రోడ్లు, డ్రైనేజీ పనులను చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు.కె.పి.హెచ్.బి కాలనీలోని శ్రీలా అపార్ట్మెంట్ వెళ్లే మార్గంలోని డ్రైనేజీ నీళ్లు, వరద నీరు నిలవడంతోపాటు, మలేషియన్ టౌన్షిప్ లోని అధిక వర్షాలు వచ్చినప్పుడు వర్షం నీరు డ్రైనేజీ నీరు నిలిచిపోవడం వల్ల వాసనలతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు స్థానికులు ఫిర్యాదు చేశారు.కాలనీ అసోసియేషన్ల ఫిర్యాదుల మేరకు స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిసి శ్రీలా అపార్ట్మెంట్ మార్గాన్ని మరియు మలేషియన్ టౌన్షిప్ ప్రాంతాన్ని ఎమ్మెల్యే కృష్ణారావు శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ శ్రీలా అపార్ట్మెంట్ వెళ్లే మార్గాన్ని వర్షపు నీరు డ్రైనేజీ నీరు వెళ్ళుటకు సంభందించిన సమస్యను స్థలా యజమానులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని అదేవిధంగా మలేషియన్ టౌన్షిప్ లోని పలు అపార్ట్మెంట్లో డ్రైనేజీ నీళ్లు నిలిచిపోవడం వల్ల వాసనలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు కాలనీవాసులతో సమన్వయం చేసుకొని డ్రైనేజీ నీరు మరియు వర్షపు నీరు వెళ్ళుటకు పరిష్కారం చేయాలని అధికారులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి , మలేషియన్ టౌన్షిప్ అధ్యక్షులు సాయి చౌదరి, కాకర్ల సురేష్ ,ఆదినారాయణ, రాజేష్ , మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.





# బి ఆర్ ఎస్ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటా... మాధవరం కృష్ణారావు

**జనం కోసం ప్రతినిధి, కూకట్పల్లి**

పార్టీ కోసం పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. కూకట్పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బేగంపేట డివిజన్ కార్యకర్తలతో స్థానిక కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బేగంపేట్ డివిజన్ ప్రజలకు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న నాల సమస్యలను వీలైనంత వరకు పరిష్కారం చేశామని అదేవిధంగా రోడ్లు డ్రైనేజీలు మంచినీటి సమస్యలను కేసీఆర్ ప్రభుత్వం హయాంలో చేసామన్నారు. ఈ ప్రభుత్వం అభివృద్ధి పైన దృష్టిసారించటంలేదని అన్నారు.కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా వెన్నంటి ఉంటానని ఎవరు భయభ్రాంతులకు భయపడవద్దని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురేష్ యాదవ్ , ప్రధాన కార్యదర్శి నరేష్, రాజయ్య , రఘు నాథ్, ప్రవీణ్, మాణిక్యం, సునీత, సాయి, శ్రీను, బాల్ రాజ్, జహంగీర్, జావీద్, లక్ష్మి బాయి, తదితర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు

**జనం కోసం ప్రతినిధి కూకట్పల్లి**

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు చేయూత లభిస్తుందని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం నాడు క్యాంపు కార్యాలయములో యం.ఎల్.ఎ మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా ఫతే నగర్ డివిజన్ కు చెందిన ఎస్. సాయి తేజ కు సి. యం. రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్పర్సన్ కాల్వ సుజాతను ఘనంగా సత్కరించిన కొప్పిశెట్టి దినేష్ కుమార్...

## కాల్వ సుజాతకి ఛైర్మన్ పదవి ఇవ్వడం హర్షనీయం... గంధం రాజు

**జనం కోసం ప్రతినిధి కూకట్పల్లి**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పరిచిన ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి కూకట్పల్లి నియోజకవర్గం నుంచి కొప్పిశెట్టి దినేష్ కుమార్ , గంధం రాజు ఆధ్వర్యంలో వందల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , మహిళ నాయకురాలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాల్వ సుజాతని కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దినేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ను నూతనంగా ఏర్పరిచి కాల్వ సుజాతని ఛైర్మన్గా నియమించిన రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ సీనియర్ నాయకులు గంధం రాజు మాట్లాడుతూ ప్రజాసేవలో ఎల్లప్పుడూ తన వంతు కృషి చేసి కాంగ్రెస్ పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న కాల్వ సుజాతకి ఛైర్మన్ పదవి రావడం సంతోషకరమని, మహిళలను ఆదరించి గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట శ్రీనివాస్ గౌడ్ ,రాజేష్ యాదవ్, సుబ్బు నాయుడు, దార్ల వనజ, రమేష్ నాయక్ , శివ, సూరి, సరోజ వీణ, దుర్గ, సుజాత ,వాణి ,రోజా తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట :

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి :

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**జనం కోసం ప్రతినిధి కే.ఎస్.ఆర్.రాజు (కుత్బుల్లాపూర్):**

నల్లపోచమ్మ అమ్మవారి దయతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు.శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడి హిల్స్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన నల్లపోచమ్మ దేవాలయం,విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారాలు అందిస్తానని తెలిపారు.దేవాలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు వేణుయాదవ్,అడ్వకేట్ కమలాకర్,మక్సుద్ అలీ,మెట్ల శ్రీను,ఎర్రలక్ష్మయ్య,వెంకటేష్,ఎర్వ సాయికిరణ్,దేవాలయ చైర్మన్ సురేందర్ రావు,కమిటీ సభ్యులు బండ మహేందర్,సాయి, మహేష్, నరేందర్, రవి తదితరులు పాల్గొన్నారు..



## ఇండియన్ నేవీకి ఎంపికైన కుత్బుల్లాపూర్ నివాసిని అభినందించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**జనం కోసం ప్రతినిధి కే.ఎస్.ఆర్.రాజు (కుత్బుల్లాపూర్):**

ఇండియన్ నేవీలో (ఎస్ఎస్ఆర్) లో ఉద్యోగం సాధించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ కు చెందిన మేకల మనోహర్ కుమార్తె మేకల ప్రిస్పిల్లా వెస్లీ శనివారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా ఇండియన్ నేవీలో ఉద్యోగం సంపాదించిన మేకల ప్రిస్మిల్లా వెస్లీని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శాలువాతో సత్కరించి అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కృషి,పట్టుదలతో జీవితంలో సాధించలేనిది ఏమీ లేదని,బలహీనతలను అధిగమించినప్పుడు ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దేగల రాము,రాచకొండ మురళి, ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..




## క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం పెంపొందుతుంది : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**జనం కోసం ప్రతినిధి కే.ఎస్.ఆర్.రాజు (కుత్బుల్లాపూర్):**

మేడ్చల్ నియోజకవర్గం దేవర యాంజాల్ లోని సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్ వేదికగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్,రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన 68వ ఎస్జిఎఫ్ తెలంగాణ స్టేట్ లెవెల్ అండర్ -14 (బాయ్స్ %డ% గర్ల్స్) బాస్కెట్ బాల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ 2024 -25 క్రీడా కార్యక్రమానికి మాజీ మంత్రి %డ% ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, కెపి.వివేకానంద్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాకారుల నుంచి మార్చి ఫస్ట్ తో గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రీడాకారుల్లో చురుకుదనం,మానసిక ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుందన్నారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు.అనంతరం క్రీడా సంబరం ప్రారంభ సూచికగా ముఖ్య అతిథులు గాల్లోకి బెలూన్లను వదిలి ట్రోఫీలను ఆవిష్కరించారు.ఈ టోర్నమెంట్ కి తెలంగాణలోని ఉమ్మడి 10 జిల్లాలకు దాదాపు 300 మంది విద్యార్థులు పోటీ పడనున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాహుల్,ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్,పేట ప్రెసిడెంట్ రాఘవరెడ్డి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నకేశవ రెడ్డి,మేడ్చల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టయ్య,సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ సరిత కుమార్ తదితరులు పాల్గొన్నారు..








# ముగిసిన కోటి దీపోత్సవం:

## విజయవంతం చేసిన భక్తులకు ధన్యవాదాలు నిర్వాహకులు:

**జనం కోసం ప్రతినిధి కే.ఎస్.ఆర్.రాజు (కుత్బుల్లాపూర్):**

పవిత్ర కార్తీకమాసం ను పురస్కరించుకొని గాజులరామారం డివిజన్ కైలాష్ హిల్స్ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి దీపోత్సవం కార్యక్రమం ఈ నెల 2 నుండి 6 వ తేది వరకు వేద పండితుల మంత్రోచ్చారణలు,పీఠాదిపతులు ప్రవచనాలు,నిత్య హోమాలు,సకల దేవ,దేవుతుల కల్యాణాలు వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు నడుమ అంగరంగ వైభవంగా సాగాయి.ఈ సందర్బంగా కార్యక్రమ నిర్వాహకులు నందు స్వామి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే గత ఐదు రోజులుగా ఎక్కడ కనివినీ ఎరుగని రీతిలో జరిగిన ఈ కోటి దీపోత్సవం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులకు,అధిరత మహారధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమాలో పాల్గొన్న భక్తులకు,దీపోత్సవానికి సహాయ సహకారాలు అందించిన స్థల ధాత పగిడి అంజిరెడ్డికి,అన్ని శాఖల అధికారులకు,సిబ్బందికి,ప్రతి ఒక్కరికి సకల దేవుళ్ళ,దేవతల ఆశీస్సులు ఎల్లప్పుడు అందరిపై ఉండాలని ఆయన ఈ సందర్బంగా భగవంతుడిని వేడుకున్నట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలేష్ శర్మ,శివారెడ్డి,సాయిరాం,రవితేజ శర్మ,చాతం లలిత్ రాజ్,మోహన్ స్వామి,పవన్ శర్మ,రంజిత్ శర్మ,చంద్రిక,తుకారాం తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి బలోపేతానికి సైనికుల్లా పని చేయాలి:

## ఎంపీ ఈటల రాజేందర్..

**జనం కోసం ప్రతినిధి కే.ఎస్.ఆర్.రాజు (కుత్బుల్లాపూర్):**

బిజెపి బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కార్యకర్తలకు సూచించారు.బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జగద్గిరిగుట్ట డివిజన్ లో బీజేపీ యువ నాయకులు సిరుసాని మహేందర్ వారి టీం 5 వేల సభ్యులను సభ్యత్వం చేయించారు. ఈ మేరకు శనివారం ఎంపీ ఈటల రాజేందర్ ను ఆయన నివాస కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడేది బిజెపి అని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సభ్యత్వం జోరు పెంచాలని మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ మోర్చా కార్యదర్శి అరకాల సుధ,నాయకులు సిద్దిరాంరెడ్డి,హనుమంతచారీ, నాగరాజు, శ్యామ్,వినయ్, భానుప్రకాష్ జగదీప్ రాయ్,శివకుమార్, ముకేశ్,భాను,చింటూ,యాదగిరి,లు పాల్గొన్న వారిలో ఉన్నారు..



## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సి.పి.యం మూడవ మహాసభలను జయప్రదం చేయండి :

**జనం కోసం ప్రతినిధి (కుత్బుల్లాపూర్):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ లో డిసెంబర్ 7,8 తేదీలలో జరిగే సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని షాపూర్ నగర్ లో ఇంటింటి ప్రచారం,విరాళాల సేకరణ లో పాల్గొన్న పార్టీ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్,పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య,రావుల స్వాతి,దేవదానం,కార్యకర్తలు ఆది నాగరాజు,సద్దాం,శేఖర్ గౌడ్,చాంద్ పాషా,దుర్గా నాయక్,యాదవ రెడ్డి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..




## ప్రభుత్వ భూములను కాపాడాలి :

## మాజీ బీజేపి నాయకులు ఆకుల సతీష్..

**జనం కోసం ప్రతినిధి (కుత్బుల్లాపూర్):**

ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయం లో వినతి పత్రం అందజేసిన మాజీ భాజపా నాయకులు ఆకుల సతీష్,కాంగ్రెస్ కార్పొరేటర్ పాండు,స్తానిక ప్రజలు.పెద్ద చెరువు తూము,నాలా ఆక్రమించుకొని %డ% సమీపంలో ప్రభుత్వ స్థలం 400 గజాలు(%వా4-వా%5) ఆక్రమించుకొని,ఆకృతి నిర్మాణ సంస్థ చేస్తున్న కబ్జా స్తలాన్ని కాపాడాలని కోరిన స్టానికులు..ఆకృతి కన్స్ట్రక్షన్ నిర్మాణ సంస్థ అప్రోచ్ రోడ్డు లేకుండా హెచ్ఎండిఏ నుండి అక్రమ అనుమతులు పొందడమే కాకుండా, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన స్థలం కాపాడాలని,ఆక్రమణ చేసిన సంస్థ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,ఆకృతి కన్స్ట్రక్షన్ కి రోడ్డు కోసం ప్రభుత్వ స్థలం కేటాయించొద్దని,చెరువు తూము /నాలాను కాపాడి రక్షించి ప్రజావసరాలకు వినియోగించాలని డిప్యూటి తహసిల్దార్ ప్రభుదాస్కు వినతి పత్రం అందజేసారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు/నిజాంపేట్ కార్పొరేషన్ స్థానికులు పాల్గొన్నారు..



## ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలో

# ముఖ్యమంత్రి సహాయనిధి...

## అరికెపూడి గాంధీ

**జనం కోసం ప్రతినిధి శేర్లింగంపల్లి**

ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందని పిఎసి చైర్మన్ శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీకి చెందిన వినోద్ కుమార్ కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన అరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి ఆరెకపూడి గాంధీ శనివారం అందజేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలియచేశారు.పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని ,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని చైర్మన్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, తిరుపతి రావు, విజయ్ కుమార్, ప్రేమ్ కుమార్,రాము, ముత్తయ్య,ప్రభాకర్, రెడ్డి మోహన్, సారయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయులు క్రాంతి గదస్వామి ఆధ్వర్యంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ...

**జనం కోసం ప్రతినిధి కూకట్పల్లి**

పాత్రికేయులు టీవీ9 క్రాంతి గదస్వామి ఆధ్వర్యంలో ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం శ్రీనివాస్ నగర్, ఎన్టీఆర్ నగర్, కూకట్ పల్లి జగద్గిరిగుట్ట హైదరాబాద్ లో నివాసం ఉంటున్న వారి ఇంట్లో శనివారం ఉదయం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం సభాపతి పవన్ కుమార్ శర్మ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సన్నిధాన స్వాములు తెల్ల హరికృష్ణ గురు స్వామి 18వ పడి, దాసరి రాహుల్ ప్రదీప్ గురు స్వామి, గురు చరణ్ కత్తి స్వామి, రాజు కన్నయ్య స్వామి, ధనుంజయ్ చారి గురు స్వామి కలిసి అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తోటి పాత్రికేయ మిత్రులు పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకొని, అన్న ప్రసాదాలు స్వీకరించి ఆ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులైనారు.



## ఆదిశైవ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**జనం కోసం ప్రతినిధి కే.ఎస్.ఆర్.రాజు (కుత్బుల్లాపూర్):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ పరిధి సారెగూడెంలో నూతనంగా నిర్మించిన "ఆదిశైవ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్" ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ,డివిజన్ అధ్యక్షులు శంభిపూర్ సుదర్శన్,నాయకులు కె.శ్రీశైలం,శ్రీను,బాల్ రాజ్, నాగార్జున,భాస్కర్,కార్యవర్గం సభ్యులు శేషయ్య,కామేశ్వర్ రావు,మారుతి,నాగేశ్వర్ రావు, కెబిఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..



